కర్నూలు । నంద్యాల

వార్త

19 జనవరి 2023 | గురువారం | పేజీలు 4

# జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలను జయప్రదం చేయండి



కర్నూలు, జనవరి 18, ప్రభాతవార్త : జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలను జయప్రదం చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన అనంతరం 34 వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను, కరపత్రాలను జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓర్వకల్ వద్ద అండర్ పాస్ నిర్మాణం కొరకు సంబంధించిన డిజైన్స్ తయారు చేశారా అని పిడి, నేషనల్ హైవే వారిని అడగగా పిడి, నేషనల్ హైవే స్పందిస్తూ అందుకు సంబంధించిన డిజైన్లు తయారు చేయడం జరిగిందని, సంబంధించిన డిజైన్లను జిల్లా కలెక్టర్‌కి చూపిస్తూ వాటిని వివరించారు. అదే విధంగా నేషనల్ హైవే సమీపంలో ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి విగ్రహం ఏర్పాటు చేస్తున్నందున భవిష్యత్తులో సిక్స్ లైన్ హైవే వచ్చిన ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సంతోష్ నగర్ ఫ్లై ఓవర్ వద్ద ఇరువైపులా సర్వీస్ రోడ్లను మూసివేసి, అక్కడ ఉన్న స్పీడ్ బ్రేకర్లను తీసివేసి వైట్ స్ట్రిప్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవే అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మెడికల్ కాలేజ్, మద్దూర్ నగర్, బళ్ళారి చౌరస్తా మరియు రాజ్ విహార్ సర్కిల్ ప్రాంతాల్లో రోడ్ల విస్తరణకు సంబంధించి చర్యలు తీసుకోవాలని మునిసిపల్, ఆర్ అండ్ బి మరియు ట్రాఫిక్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ భార్గవ తేజ, డెప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమీషనర్ శ్రీధర్, ఎన్.హెచ్ 44 పిడి జె.ఎల్. మీనా తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీయార్ వర్ధంతిలో గ్రూపుల రాజకీయం..!

: ఎవ్వరికి వారే యమునా తీరు

: టిడిపిలో తలనొప్పిగా మారిన వర్గపోరు





*మండల టిడిపిలో వర్గపోరు తారాస్థాయికి చేరింది. టిడిపి వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామరావు వర్ధంతి నిర్వహణలో కూడ టిడిపి నాయకులు గ్రూపులుగా విడిపోయి ఎవ్వరికి వారే యమునాతీరుగా వ్యవహరించారు. ప్యాపిలి పట్టణం లో టిడిపిలో నెలకొన్న వర్గపోరు వల్ల నాయకులు రెండుగా చీలి వేరువేరుగా రెండు ప్రాంతాలలో ఎన్టీయార్ వర్ధంతిని నిర్వహించారు.*

ప్యాపిలి జనవరి18(ప్రభాతవార్త ): టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మారం గౌతంరెడ్డి, మాజీ ఎమ్పీపి ఆర్ఇ.రాఘవేంద్ర, లక్ష్మినారాయణయాదవ్, గోల్ల రామ్మోహన్, ఎర్రగుంట్ల పల్లె వెంకటేశ్వరరెడ్డి, గండికోట సుబ్బయ్య, టిడిపి పట్టణ అధ్యక్షులు చిన్నసుంకయ్య, గండి కోట పెద్దరామాంజనేయులు, మల్లికార్జున, బ్యాంకు శ్రీనులు ఎన్టీయార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు.అదే విధంగా పట్టణంలోని పాతబస్టాండు వద్ద ఎమ్మెల్సీ కెయి.ప్రభాకర్ ఎన్టీయార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి గుడిపాడులో జరుగుతున్న దేవరకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కెయి వర్గం నాయకులుగా గుర్తింపు పోందిన మాజీ ఎమ్పీపి శ్రీనివాసులు, వెంకట రమణాచారి, అలెబాద్ పరమేష్, వెంకటేష్, గోపాల్ పాల్గొన్నారు. మండలంలోని ధర్మారం, కెయి.ప్రభాకర్ గ్రూపులుగా నాయకులు విడిపోయి ఎన్టీయారు వర్ధంతిని వేరువేరుగా రెండు ప్రాంతాలలో నిర్వహించడం ఏమిటని కార్యకర్తలు నిలదీస్తున్నారు. ఐకమత్యంగా కలిసికట్టుగా కార్యక్రమాలను నిర్వహించాలని సూచిస్తున్నారు. రెండు వర్గాలుగా విడిపోయి కార్యక్రమాల నిర్వహణ వల్ల టిడిపిలో నెలకొన్న వర్గపోరు బహిర్గతమైంది. ఇప్పటికైనా టిడిపి అధిష్టానం జోక్యంచేసుకుని వర్గపోరును నివారించాలని, లేకపోతే సైకిల్ నష్టపోయే ప్రమాదం ఉంటుందని కార్యకర్తలు చెపుతున్నారు. మండలంలో టిడిపిలో రగులుతున్న వర్గపోరు మధ్య కార్యకర్తలు ఎటువైపు వెళ్ళాలో తెలియక సతమతమవుతున్నారు.

# ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి



కర్నూలు న్యూసిటి, జనవరి 18, ప్రభాతవార్తః కీ.శే.నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కర్నూలు పార్లమెంటు అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు పార్టీ కార్యకర్తలతో కలిసి కలెక్టరు కార్యాలయం ఎదుట యన్‌టి రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్‌చార్జీ టి జి భరత్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 1982కు ముందు రాష్ట్రంలో అనిశ్చిత రాజకీయ పరిస్థితులు నెలకొని రాష్ట్ర ప్రజలు ఎన్నో అవస్థలు పడడం జరిగింది. రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఢిల్లీ పెద్దల చేతిలో కీలుబొమ్మలుగా మారి ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టారు. తెలుగువారంటే ఢిల్లీ పెద్దలకు చిన్నచూపు వుండేది.ఆంధ్రులకు ఢిల్లీలో జరుగుతున్న అవమానాలను జీర్ణించుకోలేక తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో అప్పటి తెలుగు చిత్రరంగంలో తనను ఎంతో అదరించిన తెలుగు ప్రజలకోసం వారి సాధకబాధకాలను తెలుసుకొని అందుకు అనుగుణంగా తన పాలనను అందించాలని నిర్ణయం తీసుకున్న ఎన్‌టిఆర్ 1983 మార్చి 5 జరిగిన ఎన్నికల్లో అఖండ మెజార్టీతో 199 సీట్లు గెలుచుకొని 35 సంవత్సరాల కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడారు. ఆయన మరణం తరువాత టిడిపి పచ్చజెండా మోసే బాధ్యతను తీసుకున్న నారా చంద్రబాబునాయుడు ప్రజాసంక్షేమం కోసం ఎన్‌టిఆర్ చూపిన మార్గంలో ముందుకెళ్తు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటూ నేటి వైయస్‌ఆర్‌సీపీ కుట్రపూరితమైన రాజకీయాలకు ఎదుర్కొవడంలో ఎప్పటికప్పుడు తనదైన శైలీలో పార్టీని, కార్యకర్తలను సమాయత్తం చేస్తు అధికారంలో వున్న,ప్రతిపక్షంలో ఉన్నా అనునిత్యం ప్రజాసమస్యలపై పోరాటం కొనసాగిస్తు ప్రజాసంక్షేమం కోసం పాటుపడుతున్నారని పేర్కొన్నారు. అనంతరం స్థానిక గౌరి గోపాల్ అసుపత్రి నందు పార్టీ కార్యకర్తలు రక్తదానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్ అబ్బాస్, ఆర్య శంకర్, కిరణ్మయి, జె తిరుపాల్‌బాబు, నందిమధు, సంజీవలక్ష్మీ, లక్ష్మీరెడ్డి, ఎల్లప్ప, కె పరమేష్, పి హనుమంతరావు చౌదరి, నరసింహులు, గున్నా మార్క్, బాబురావు, డి జేమ్స్, చంద్రకాంత్, ఎల్‌వి ప్రసాద్, రాజ్యలక్ష్మీ, చంద్రకళాబాయి, సుశీలమ్మ, బాలవెంకటేశ్వర్‌రెడ్డి, పి చిన్నమారెప్ప, ఉమర్‌బాష, మన్సూర్, రవిప్రకాష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




# అడుగడుగునా..తనిఖీలే...!

- ఏ దారులను వదలని పోలీసులు
- బెంబేల్లేత్తుతున్న వాహన చోదకులు
- ఇలా .. బాదితే... 175 స్థానాలు ఎలా సాధ్యం ?



జగనన్న పాలనలో పోలీసులు శాంతి భద్రతల కంటే ప్రభుత్వానికి ఆదాయ వనరులను అందించడమే తమ కర్తవ్యంగా చేసుకున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదనే చెప్పాలి. ప్రతి రోజు పోలీసులు గ్రామాలలో ఉదయం సాయంత్రపు వేళల్లో వాహన తనిఖీలతో వీర బాదుడు బాదుతున్నడంతో వాహన చోదకులు బెంబేల్లుతున్నారు. ఈ తనిఖీల వల్ల వాహన చోదకులు వారి వాహనాలను బయటకు తీసుకురావడానికి కూడా జంకే పరిస్థితులు నెలకొనడం శోచనీయం. వాహన చోదకుల దగ్గర ఒక్కొక్క సమయాలలో వారి దగ్గర అపరాద డబ్బులు లేకున్నా ఆ సమయాలలో పోలీసులు వారి వాహనాలను స్వాదీనం చేసుకున్న సందర్భాలు ఉన్నాయి. ఈ విషయంపై పలు చోట్ల వాహన చోదకులు అంతా పోలీసుల చర్యలపై ఏంటి .. ఈ బాదుడు అని ... అడిగినా వారికి ఇచ్చే సమాధానం.., ఇదంతా ప్రభుత్వ ఆదేశాలని చెప్పడం మరింత ఆ శాఖపై తీవ్ర అసంతృప్తిని వెళ్లగక్కాల్సిన పరిస్థితులు ఏర్పడడం గమనార్హం.

కోడుమూరు, ప్రభాతవార్త ః

• వివరాలు 2లో

## వెంకాయపల్లె ఎల్లమ్మకి..

# వెండి మకరతోరణం





కర్నూలు రూరల్,జనవరి 18,ప్రభాతవార్త మండల పరిధిలోని వెంకాయపల్లె గ్రామ సమపాన వెలసిన వెంకాయపల్లె ఎల్లమ్మ అమ్మవారికి మిదుతూరు మండలం చెందిన చెరుకు చెర్ల గ్రామస్తులు హిందూ యువరాజ్ పేయిఒట్స్ సంస్థ నిర్వాహకులు పేరెడ్డి హేమసుందర్ రెడ్డి, తండ్రి పే రెడ్డి భాస్కర్‌రెడ్డి 3కిలోల వెండితో తయారు చేసిన మకర తోరణాన్ని ఆలయ చైర్మన్ బేతం కృష్ణుడు సమక్షంలో బుధవారం అమ్మవారికి సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బేతం కృష్ణుడు మాట్లాడుతూ అమ్మవారికి వెండి మకర తోరణాన్ని ఇచ్చిన దాత వారి కుటుంబం,వారి వ్యాపారం అభివృద్ధి చెందిన వారు ఆనందంగా ఉండాలని మనస్పూర్తిగా అమ్మ వారిని కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. అమ్మవారి ఆలయం దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. వెంకాయపల్లె ఎల్లమ్మ అమ్మవారు ఎంతో మహిమ కలిగిన అమ్మవారని..అమ్మవారికి ఏపిలోనే కాకుండ చుట్టుపక్కల రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారన్నారు. ఆలయ ఈఓ సీతారామిరెడ్డి,ఆలయ పూజారి ఎల్లరాజ్ పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే పాలన..!

- రూ.40లక్షలతో నిర్మించిన సచివాలయం ప్రారంభోత్సవం
- రూ.20లక్షలతో సిసి రోడ్లు,డ్రైనేజీ నిర్మాణంకు కృషి చేస్తా
- మంత్రి గుమ్మనూరు జయరాం





దేవనకొండ,జనవరి 18,ప్రభాతవార్త వైసిపి ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ,వాలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రజల వద్దకే పాలన అందిస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. బుధవారం మండల పరిదిలోని ప్యాలకుర్తి గ్రామంలో సర్పంచ్ సుధారాణి, ప్రతాప్‌ల ఆద్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మంత్రి గుమ్మనూరు జయరాం గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి సచివాలయ సిబ్బందితో మాట్లాడారు. సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వం అందిస్తున్న సేవలను లబ్ధిదారులకు అందేలా పని చేయాలని సూచించారు. గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి జయరాం మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలన్న ఉద్దేశ్యంతో నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చి విద్యారంగానికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీత వేశారన్నారు. వైసిపి ప్రభుత్వానికి రోజురోజుకు ప్రజాధరణ పెరిగిపోతుందన్నారు. 2024 ఎన్నికల్లో వైసిపి పార్టీ సునామీకి టిడిపి పార్టీ భూస్థాపితం కావడం ఖాయమన్నారు. ప్యాలకుర్తి గ్రామానికి రూ.4కోట్ల50లక్షలతో పాలకుర్తి గ్రామానికి సిసి రోడ్డు,వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి నివారణకు రూ.30లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంక్‌ను నిర్మించామన్నారు. పాలకుర్తి గ్రామానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్దిదారులకు రూ.6కోట్ల 18లక్షలు అందచేశామన్నారు. రూ.40లక్షలతో నిర్మించిన సచివాలయాన్ని మంత్రి జయరాం ప్రారంభోత్సవం చేశారు. అనంతరం గడప గడప కార్యక్రమంలో పాల్గొని సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని సిసిరోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి రూ.20లక్షలు కేటాయిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అలాగే నవరత్నాలు పేదలందరికి ఇళ్లలో భాగంగా నిర్మించుకున్న లబ్దిదారుల గృహాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు,జడ్‌పిటిసి రామకృష్ణ(కిట్టు),ఎంపిపి లక్ష్మీదేవి భర్త లుముంబా,ఎంపిడిఓ గౌరీదేవి, తహశీల్దార్ సుదర్శనం,ఎస్ఐ భూపాలుడు, ఈఓపిఆర్‌డి సూర్యనారాయణ,ఏపియం రమేష్, ఏపిఓ కృష్ణమూర్తి,గ్రామ సర్పంచ్ సుధారాణి, తెర్నేకల్ సర్పంచ్ అరుణ్‌కుమార్,వైసిపి నాయకులు ప్రతాప్, నిజాల్‌రెడ్డి ,ప్రేమ్‌నాథ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి,నారాయణరెడ్డి, మదన్‌మోహన్ రెడ్డి,హంపిరెడ్డి,నరసింహయ్య స్వామి, రాజన్న, ఎల్‌కె శ్రీనివాసులు,కరివేముల వీరేష్, రామాంజనేయులు,ఈరన్న,చంద్రన్న,కొత్తపేట బాబు, కబీర్,ప్రవీణ్,తిరుమలేష్,లక్ష్మన్న పాల్గొన్నారు.

# పోలీస్ కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షలకు.. పకడ్బంది ఏర్పాట్లు..

- జిల్లాలో 17,331 మంది అభ్యర్థులు - 33 పరీక్షా కేంద్రాలు
- నిమిషం అలస్యమైనా అనుమతిలేదు : జిల్లా ఎస్పీ

నంద్యాల, జనవరి 18, ప్రభాతవార్తః ఆంధ్రప్రదేశ్ పోలీస్ రిక్రూట్‌మెంట్ స్టేట్‌లెవల్ బోర్డు అధ్వర్యంలో ఆదివారం నిర్వహించే పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తున్నట్లు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పోలీస్ అధికారులు, రీజినల్ కో-ఆర్డినేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 22వ తేదిన ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు నిర్వహించే పరీక్షలకు భద్రతాపరమైన అంశాలను కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను, నియమనిబంధనలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా గట్టి భద్రతా చర్యలుచేపట్టడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు ఉంటుందని పోలీస్ అధికారులు, పరీక్షరాయు అభ్యర్థులందరికి క్రమశిక్షణ పాటిస్తు వారిని పరీక్షహాల్‌లోకి పంపాలని సూచించారు.జిల్లాలో పరీక్ష రాసే అభ్యర్థులు 17,331 మందికి 33 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. నంద్యాల పట్టణంలో 28, పాణ్యంలో 5 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్షకుప హాజరయ్యే అభ్యర్థులు హాల్ టిక్కెట్‌తో పాటు అధార్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్‌కార్డు, పాస్‌పోర్టు, పాన్‌కార్డులలో ఏదోఒకటి తీసుకురావాలన్నారు. పరీక్షహాల్‌కు 9 గంటల నుంచి అభ్యర్థులను హాల్‌లోకి అనుమతించబడును. పరీక్ష సమయంలో ఎట్టిపరిస్థితుల్లో అభ్యర్థులను బయటకు పంపడం జరగదు. పరీక్షకు సంబంధించి దాదాపు 200 మంది సిబ్బందిని బందోబస్తు విధులకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సిఐలు 8 మంది, ఎస్ఐలు 31 మంది, సిబ్బంది 161 మంది ఉన్నారు. పరీక్షకేంద్రానికి సెల్‌ఫోన్‌లను, ఎలక్ట్రానిక్ పరికరాలు, వాచ్, బ్లూటూత్, ఇయర్‌ఫోన్స్ తీసుకురాకుడదన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే అభ్యర్థులు పరీక్షకు ఒకరోజు ముందే పట్టణానికి చేరుకోవడం మంచిదన్నారు. ఆర్టీసి వారు పరీక్ష రోజు ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రం వద్ద 30 పోలీస్‌యాక్టు అమలులో ఉంటుంది. ఏవరు గుమికూడరాదు. పరిసర ప్రాంతాల్లో ఉన్న బుక్‌స్టోర్స్, జిరాక్స్ సెంటరులు తెరువరాదు. కార్యక్రమంలో ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఆర్ రమణ, ఎఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, నంద్యాల టౌన్ డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, ఎఓ నిజాముద్దిన్, రీజినల్ కో-ఆర్డినేటర్ డా.డివి అశోక్, ఎలక్ట్రిసిటి డిఇ అంతోని రాజు, ఆర్టీసి డిపో మేనేజర్ గంగాధర్‌లు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత నిబంధనలు పాటించి.. విలువైన ప్రాణాలు కాపాడుకోండి..



నంద్యాల క్రైం, జనవరి 18, ప్రభాతవార్తః రోడ్డు భద్రత నియమాల నిబంధనలు పాటించి విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని నంద్యాల శాస సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం ఆర్ఎఆర్ఎస్ కాన్ఫరెన్స్ సమావేశం నందు జిల్లా రోడ్డు రవాణాశాఖ అధ్వర్యంలో ఆర్టీఓ శ్రీకాంత్ అధ్యక్షతన 34వ జాతీయ భద్రత వారోత్సవాలను నిర్వహించారు. ముందుగా స్వచ్చత పక్వాడో 2023 వాల్‌పోస్టర్‌లను అవిష్కరించారు. రోడ్లపై వాహనాలు అజాగ్రత్తగా నడిపి మీప్రాణంతో పాటు ఎదుటివారి ప్రాణాలకు ముప్పువాటిల్లే విధంగా తెచ్చుకోవద్దని మిమ్ములను నమ్మి కుటుంబాలు జీవిస్తున్నాయని వాటిని దృష్టిలో పెట్టుకొని ప్రయాణాన్ని సాగించాలన్నారు. నిబంధనలను తూచతప్పకుండా పాటించాలని సూచించారు. ప్రమాదాలు వాహనదారుల స్వయం కృత అపరాదం వల్ల చోటుచేసుకుంటున్నాయన్నారు. విద్యార్థులు రోడ్డు నియమాలు, ట్రాఫిక్ సూత్రాలు అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ద్విచక్రవాహన దారులు హెల్మేట్ ధరించాలి, మద్యం సేవించి వాహనాలను నడపరాదన్నారు. జనాభా ప్రాతిపదికన పెరగడం వల్ల వాహనాల వినియోగం అధికంగా ఉందని తెలిపారు. ఈకార్య క్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.వెంకటరమణలు పాల్గొన్నారు.

# అడుగడుగునా..తనిఖీలే...!

(తరువాయి) ఒక పక్క రాష్ట్రంలో ముందుస్తు ఎన్నికలు రాబోతున్నాయని అన్ని రాజకీయ పార్టీలలో ఎన్నికల సమరాలకు సర్వం సిద్ధం చేసుకుంటున్న విషయం తెలిసిందే. అయితే అధికార పార్టీలో మాత్రం వచ్చే ఎన్నికలల్లో ఈ సారి జరిగే ఎన్నికలల్లో అధికార పార్టీకి 175 అసెంబ్లీ స్థానాలు రావాలని స్వయంగా ఇప్పటికే పలు మారులు రాష్ట్ర మంత్రి వర్గంతో పాటు వారి ఎమ్మేల్యేలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశ్లేషణలు జరిపిన విషయం తెలిసిందే. ఇలాంటి లక్ష్యాలు పెట్టుకున్న అధికార పార్టీ అధినేతకు ప్రజలను నిరంతరం ఎదో రకంగా సామాన్య ప్రజల జేబులకు చిల్లులు పెట్టించే పనులు చేస్తే రాబోయే ఎన్నికలల్లో ప్రజల తీర్పు ఏ విధంగా ఇస్తారనే విషయంపై ఆ పార్టీ విశ్లేషణలు తారుమారు అయ్యే పరిస్థితులు జరగవచ్చని రాజకీయ పరిశీలకులు బావిస్తున్నారు. ఇలాంటి విశేషణలుపై అధ్యయనం చేసేందుకు ఆ దిశగా ఆలోచనలు చేయడం లేదనే చెప్పాలి. అందుకే ప్రభుత్వానికి ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను నెట్టుకురావలంటే ముందు ఆదాయమే ముఖ్యం అన్నట్లుగా ఉంది. అందుకే ప్రభుత్వ ఆదాయలకు పోలీసు శాఖను ఎంచుకుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో వాహనాల తనిఖీలు అంతా ఆర్టీవో శాఖ అధికారుల పర్యవేక్షణలోనే జరిగేవి. కానీ నేడు ఆ పనులు అంతా స్థానిక లోకల్ పోలీసులకు ప్రభుత్వం అదనపు భాద్యతలు ఇచ్చారోమో అన్నట్లుగా సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇలా ప్రభుత్వం పోలీసు శాఖపై ప్రజల శాంతి భద్రతల కంటే ప్రభుత్వ ఆదాయాలపైనే టార్గెట్ చేస్తే ఆ శాఖ చేయాల్సిన కేసుల ధర్యాప్తులు ఎలా పురోగతి సాధిస్తారనేది ప్రశ్నార్థకమే. పోలీసులకు వాహనాల తనిఖీలతో పాటు ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ పాలనపై చేసే ఆందోళనలు,ర్యాలీలను అడ్డుకొని వాటిని నిర్వీర్యం చేసే పనులను కూడా ఆ శాఖకు అప్పగించిందనే చెప్పాలి. ఇది ఇలా ఉంటే ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలోని సమశ్యాత్మక, అత్యంత సమశ్యాత్మక గ్రామాల పరిస్థితులపై పోలీసులు నిఘాలోపించే పరిస్థితులు ఉన్నాయనేది స్పష్టం అవుతోంది. ఇందుకు ఉదాహరణగా గత మూడు నెలల కింద కోడుమూరు పట్టణంలో పట్ట పగలే ఒక రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తిని అతికిరాతకంగా నరికి చంపిన సంఘటనలు ఉన్నాయి. ఇలాంటి సంఘటనలు జరగడానికి గ్రామాలలో నెలకొన్న పరిస్థితులపై పోలీసుల నిఘాలోపాల వల్లే ఇలా జరిగిందన్న నిందలు కూడా పోలీసులు మూటకట్టుకున్నారన్న విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ శాఖలలో అత్యంత ముఖ్యమైనది పోలీసు శాఖనే. అలాంటి శాఖను నేడు రాష్ట్ర ప్రభుత్వం నీరు గారుస్తుందని స్థానికులు పెదవిరుస్తున్నారు. ఇలాంటి బాదుడులు ఇంకా.. ఎంత కాలం వరకు ఉంటాయని ... ఈ బాదుడులకు ఎప్పుడు విముక్తి లభిస్తుందని వాహన చోదకులు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు.

# రాయలసీమ ప్రజల గుండెలో నిలిచిన ఎన్.టి.ఆర్.

**వెలుగోడు,జవరి 18,ప్రభాతవార్త:** తెలుగు గంగ జలాశయం అంతర్భాగమైన వెలుగోడు జలాశయం ఏర్పాటు చేసి రాయలసీమ ప్రజలకు రెండు కార్లు పంట అంధిస్తూ ప్రజల గుండెల్లో నందమూరి తారక రామారావు చిరస్థాయిగా నిలిచారని తెదేపా నాయకులు ఖలీల్ అమీర్ హంజ, జాకీర్‌హుశ్శేన్, మోమిన్ రసూల్ అన్నారు. బుధవారం ఎన్టీఆర్ 27వ వర్ధంతి సంధర్బంగా పట్టణంలోని మాజీ ముఖ్యమంత్రి స్వర్గీ నందమూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతు వెలుగోడు ప్రాంతంతో పాటు రాయలసీమలోని జిల్లాలోని లక్షల ఎకరాలకు సాగునీరు అంధించాలనే సంకల్పంతో వెలుగోడులో సుమారు 17 టి.యం.సి.ల నీటిని నిలువ వుంచే సామర్థ్యం గల జలాశయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీంతో ఒక్క కారు కూడా పండించలేని భూములను బంగారు భూములుగా తీర్చిదిద్దిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని అని వారు కొనియాడారు. మాజీ సర్పంచ్ కలాం సయ్యద్, మోత్కూరు రాంనాయుడు, అయుబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేకహోదా సాధనకై విద్యార్థి యువజన సంఘాల యాత్రను జయప్రదం చేయండి

**ఆదోని,జనవరి 18,ప్రభాతవార్త :** రాష్ట్రానికి ప్రత్యేకహోదా సాధనకై విద్యార్థి యువజన సంఘాల యాత్రను జయప్రదం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని స్థానిక భీమస్ హోటల్ నందు విద్యార్థి సంఘాల నేతలు సమావేశం నిర్వహించి కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి షబీర్‌భాష, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి కె నాగరాజు,ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె శ్రీనివాసులు,పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు అఖండ, బిడిఎస్‌ఎఫ్ రాష్ట్ర కన్వినర్ రమేష్‌లు మాట్లాడుతూ ప్రత్యేకహోదా సాధనకై విద్యార్థి యువజన సంఘాల యాత్రను ఈ నెల 20న హిందూపురం నుండి ఫిబ్రవరి 4శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం వరకు బస్సు యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. వైసిపి పార్టీ అధికారంలోకి రాకముందు కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి అయినా ప్రత్యేక హోదా సాధిస్తామని ప్రజలకు మాయమాటలు చెప్పి నేడు అధికారంలోకి రాగానే రాష్ట్రానికి రావాల్సిన విభజన హామీలను విస్మరించిందన్నారు. ఇప్పటికైనా ప్రత్యేక హోదాతో పాటు రాయలసీమ,ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలన్నారు. గిరిజన,సెంట్రల్,మైనింగ్ యూనివర్సిటీల అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని కోరారు. విద్యార్థి,యువజన సంఘాల సమర యాత్ర ఈ నెల 21న కర్నూలు జిల్లాకు చేరుకుంటుందన్నారు. ఈ సమర యాత్రను విద్యార్థులు,యువకులు,మేధావులు రాజకీయాలకు అతీతంగా విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు దస్తగిరి,మల్లికార్జున,ప్రభ,ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు గణేష్,నాగరాజు, గౌస్,పిడిఎస్‌యు నాయకులు మల్లికార్జున,ఆనంద్,బిడిఎస్‌ఎఫ్ నాయకులు పవన్,యోహాను తదితరులున్నారు.

# ఎన్‌టిఆర్ సేవలు మరువలేనివి

**ఆలూరు,జనవరి 18,ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా నందమూరి తారక రామారావు చేసిన సేవలు మరువలేనివని టిడిపి మాజీ ఇంచార్జ్ వైకుంఠం శివప్రసాద్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎండి భవన్‌లో టిడిపి వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి కీ.శే నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసిన మహనీయుడు ఎన్‌టిఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్‌టిఆర్

**ఆస్పరి,జనవరి 18,ప్రభాతవార్త :** పేద,బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు అని టిడిపి మండల కన్వినర్ పరమారెడ్డి,మాజీ డైరెక్టర్ కృష్ణయాదవ్‌లు అన్నారు. బుధవారం ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు తెదేపా ఆధ్వర్యంలో తెదేపా జెండా కట్ట వద్ద ఎన్‌టిఆర్ 27వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెదేపా వ్యవస్థాపకులు ఎన్‌టిఆర్ తెలుగు జాతి ఆత్మ గౌరవం,తెలుగువాడి కీర్తిని నలుదిశలా చాటిచెప్పిన యుగపురుషుడు ఎన్‌టిఆర్ అన్నారు.రాష్ట్ర వాల్మీకి సాధికారిక కార్యదర్శి తిమ్మన్న,మాజీ సొసైటీ చైర్మన్ నొసేపాటి చౌదరి,టిడిపి ప్రధాన కార్యదర్శి శేషాద్రి,ఎంపిటిసిలు నరసప్ప, రహంతుల్లా,టిడిపి సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి,మాజీ మండల కన్వినర్ శ్రీనివాసగౌడ్,నాయకులు సతీష్‌కుమార్,నారాయణ, శ్రీనివాసులు,తెలుగు యువత నాయకులు మారేష్,మహబూబ్,నరేష్, అట్టేకల్ హరి,ఓబులేష్ తదితరులున్నారు.

# ఈక్రాప్ నమోదు వల్ల రైతుకు లబ్ధి : ఏఓ ఆనంద్

**చిప్పగిరి,జనవరి 18,ప్రభాతవార్త :** రైతులు పొలాల్లో వేసుకున్న పంటలకు ప్రతిఒక్క రైతు కూడా ఈ క్రాప్ యాప్‌లో నమోదు చేసుకుంటేనే ప్రభుత్వం అందించే ప్రయోజనాలు అందుతాయని మండల వ్యవసాయాధికారి ఆనంద్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన చిప్పగిరిలో వ్యవసాయ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు సెనగ,జొన్న,పొద్దు తిరుగుడు పంటలు వేసుకున్న రైతులందరు కూడా 13,153ఎకరాలు ఈక్రాప్ నమోదు చేసుకున్నారన్నారు. ఈ క్రాప్ నమోదు చేసుకోనని రైతులు వెంటనే ఈక్రాప్ చేసుకోవాలన్నారు. ఈ నెల 31 చివరి తేదీ అని తెలిపారు. ప్రతి గ్రామంలో ఆర్‌బికె కేంద్రాల ద్వారా ఈక్రాప్ నమోదుపై అవగాహన కల్పించామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రమాదేవి,అగ్రికల్చర్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించండి

**–ఆర్జేడిగా బాధ్యతలు చేపట్టిన ప్రతాపరెడ్డికి బిటిఎఫ్ వినతి**

**నంద్యాల విద్య, జనవరి 18, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలో విద్యారంగ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని అధికారుల పనితీరుపై పలు విమర్శలు చోటుచేసుకుంటున్నాయని వీటన్నింటిని పరిష్కరిస్తు విద్యారంగాన్ని అభివృద్ధి దిశగా పయనించేందుకు తమవంతు కృషిచేస్తామని బిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కొప్పెర సతీష్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం కడప అర్జేడిగా బాద్యతలు చేపట్టిన ప్రతాపరెడ్డిని అభినందిస్తు సమస్యల గురించి వినతిపత్రాలు అందజేశారు. ఉమ్మడి కరూ ్నలు నంద్యాల జిల్లాల్లో విద్యారంగ సమస్యలు అధికంగా ఉన్నాయని ప్రమోషన్లు బదిలీల్లో ఉపాధ్యాయులకు తప్పుడు ధృవీకరణ పత్రాలు అందజేసిన అధికారులపై చర ్యలు తీసుకోవాలని ఆయనకోరారు. 2019లో పదోన్నతికి నోచుకొని డిఇఓ పూల్ బాష పండితులకు పదోన్నతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి జిల్లాల్లో విద్యారంగ సమస్యలపై ప్రతే ్యక దృష్టిసారిస్తానని తనవంతుగా సమస్యలను రాష్ట్ర విద్యాశాఖాధికారుల దృష్టికి తీసుకెళ్తానని సానుకూలంగా స్పదించినట్లు తెలిపారు. కార్యక్రమంలో విజయరాణి,నాగసుందరి, జయపాల్, సంజీవ, శేఖర్, రఫీ, స్వతంత్ర బాబు, పెంచలయ్య తదతరులు పాల్గొన్నారు.

# శుద్ధమైన తాగునీరు అందించడమే తమ లక్ష్యం

**– విద్యుత్ ఆదా కొరకు సెన్సార్ లైట్లు ఏర్పాటు : సర్పంచ్ చలవాది రంగమ్మ**

**హొళగుంద,జనవరి 18,ప్రభాతవార్త :** హొళగుంద గ్రామప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించడమే తమ లక్ష్యమని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ,ఉప సర్పంచ్ మీనాక్షమ్మ,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌లు అన్నారు. బుధవారం స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయం వెనుక భాగంలో ఉన్న గ్రామానికి సరఫరా చేసే తాగునీటి ఫిల్టర్ బెడ్‌ను పరిశుభ్రం చేయించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామానికి సరఫరా చేసే తాగునీటి ఫిల్టర్ బెడ్ నందు పిచ్చిమొక్కలు,పాచి మరియు ఇసుక పేరుకుపోవడంతో గ్రామప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని తొలగించామన్నారు. ఫిల్టర్ బెడ్‌లో ఇసుకను చదును చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లామన్నారు. ముఖ్యంగా గ్రామస్తులకు శుద్ధజలం అందించడమే తమ ధ్యేయమన్నారు. అదేవిధంగా పగలు,రాత్రి వెలుగుతున్న విద్యుత్ దీపాలను తొలగించి కొత్తగా సెన్సార్ లైట్లను బిగించడం జరిగిందన్నారు. దీంతో విద్యుత్‌ను ఆదా అవ్వడమే కాకుండ పంచాయతీకి నిధులు మిగులుతాయని రాజశేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. అలాగే శ్రీ సిద్ధేశ్వర స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా ఏ కాలనీలో కూడా విద్యుత్ దీపాల సమస్య లేకుండ వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులు కూడా తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు. ప్రధానంగా ఎక్కడైనా పైప్‌లైన్ లీకేజీ,డ్రైనేజీ,వీధిదీపాల సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకొస్తే సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పంపాపతి,వాటర్ బాయ్ యల్లప్ప,వరుణ్, పంచాయతీ సిబ్బంది మోదీన్ తదితరులు పాల్గొన్నారు.

# తెదేపాలో బయటపడ్డ వర్గపోరు

**మద్దికెర,జనవరి 18,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర ఉన్నటువంటి ఎన్‌టిఆర్ విగ్రహానికి రెండు వర్గాలుగా వచ్చి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా మాజీ జడ్‌పిటిసి రాజన్న యాదవ్ వర్గం వారు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎన్‌టిఆర్ చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం మాజీ ఎంపిపి భర్త గూడూరు ధనుంజయుడు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్‌టిఆర్ చేసిన ప్రజాసేవ మరువలేనిదని మరల టిడిపి అధికారంలోకి వచ్చి ఎన్‌టిఆర్ చేసిన విధంగా పరిపాలన కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఇలా రెండు వర్గాలుగా వచ్చి విగ్రహానికి పూలమాలలు వేయడంతో పార్టీలో ఉన్నటువంటి కార్యకర్తలు కూడా రెండు వర్గాలుగా ఏర్పడి ఏ వర్గం వారు ఆ వర్గానికి వెళ్లిపోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్‌గౌడ్,గడ్డం రామాంజనేయులు,పెరవలి రామాంజనేయులు, గూడూరు కవిత,ఆనంద్,పీరా, శివ,లక్ష్మినారాయణ,శ్రీనివాసులు,రంగయ్య,చంద్రన్న,విఠోబ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 27వ ఎన్టీఆర్ వర్ధంతి

**నందవరం, జనవరి 18, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నందవరంలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ 27వ వర్ధంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.ఈసందర్భంగా ఆ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ సినిమా హీరోగానే కాకుండా తెలుగుదేశం పార్టీని పేద, బడుగు, బలహీనవర్గాల పార్టీగా ముద్రవేసుకొని కాంగ్రెస్‌పార్టీని మట్టికరిపించి అధికారంలోకి రావడం ఎన్టీఆర్ కృషి, పట్టుదల కారణం అన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, మద్యపాన నిషేదం లాంటి కార్యక్రమాలతో పేదల దైవంగా ఎన్టీఆర్ నిలిచారన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలు, ఒక్కరూపాయి మాత్రమే జీతం తీసుకొని ముఖ్యమంత్రిగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని చెప్పారు. ఈకార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మాధవరావు దేశాయి. టిడిపి మాజీ రైతు సంఘం అధ్యక్షులు పెద్దరాముడు, యూత్ నాయకులు విశ్వనాథ్, టిడిపి నాయకులు మల్లి,

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**కోడుమూరు,జనవరి 18, ప్రభాతవార్త :** దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి వేడుకలు బుధవారం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ముందుగా టీడీపీ శ్రేణులు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక యూత్ రిక్రియేషన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఆనాధాశ్రమంలో ఉన్న వృద్ధులకు టీడీపీ శ్రేణులు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు సర్పంచ్ భాగ్యరత్న,టీడీపీ శ్రేణులు కె.మధుసూదన్‌రెడ్డి,కె.యి రాంబాబు,బి.రాముడు,బి.ఎల్లప్ప,ఎల్.లక్ష్మయ్యశెట్టి,చిల్లబండ భాష,గోరంట్ల తిరుమల నాయుడు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో కూడా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

అమడగుంట్లలో .. : మండలంలోని అమడగుంట్ల గ్రామంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయమే గ్రామంలోని టీడీపీ నాయకులు,కార్యకర్తలు బస్టాండు కూడలిలోకి వచ్చి అక్కడ ఏర్పాటు చేసుకున్న ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం టీడీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగు దేశం ఆవిర్భావంతోనే బడుగు,బలహీన వర్గాలకు అన్ని రంగాలలలో సముచిత న్యాయం జరిగిందని టీడీపీ శ్రేణులు గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత వైకాపా పాలనలో ఒకే సామాజిక పాలన నడుస్తోందని, ఈ పాలనను త్వరలో అంతమొందించి వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించుకోవాలని టీడీపీ శ్రేణులు పిలుపు నిచ్చారు.

# అధికారుల సలహాలతో వేరుశనగ పంటలో అధిక దిగుబడులు

**– ఏడిఏ మహమ్మద్ ఖాద్రి**

**చెట్నహళ్ళి(మంత్రాలయం),జనవరి 18,ప్రభాతవార్త:** మండల వ్యవసాయశాఖ అధికారులు తెలియజేసే సలహాలు,సూచనలతో వేరుశనగ పంటలో అధిక దిగుబడులు సాధించవచ్చని ఏడిఏ మహమ్మద్ ఖాద్రి అన్నారు.బుధవారం మండల పరిధిలోని చెట్నహళ్ళి గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించి అధిక దిగుబడులు ఎలా సాధించాలో తెలియ జెప్పే ఒదుకే పొలంబడి కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.గ్రామంలో రైతులు సాగుచేసిన వేరుశనగ పంటను పరిశీలించారు.పంటలో పొగాకు లద్దె పురుగు ఉన్నందున రైతులు నివారణకు క్రిమి సంహారక మందులు వాడవచ్చని తెలిపారు.అనంతరం పంటలో ఆకు కత్తిరింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ ఆకు కత్తిరింపు వలన పంటలో దిగుబడులు తగ్గవని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఓ జీరా గణేష్.సర్పంచ్ ఆంజనేయులు,ఉప సర్పంచ్ వీరనాగప్ప తదితరులు ఉన్నారు.

# ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ చేతుల మీదుగా బెస్ట్ అవార్డు అందుకున్న అన్వర్ భాష, సునీల్

**పత్తికొండ,జనవరి 18,ప్రభాతవార్త :** పత్తికొండ పోలీస్‌స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ సునీల్ కుమార్,హోంగార్డు అన్వర్ భాషలు గత రెండు నెలల క్రితం నుండి దొంగతనాలు చేసినటువంటి కేసుల్లో రికవరీ చేసినందుకుగాను 2012వీక్లీ బెస్ట్ అవార్డును ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐపిఎస్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం కానిస్టేబుల్ సునీల్ కుమార్,హోంగార్డు అన్వర్ భాషలు మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా పత్తికొండ సిఐలు మురళీమోహన్,రామకృష్ణారెడ్డిలు మాపై ఉంచిన నమ్మకాన్ని మా శక్తివంచన లేకుండా డ్యూటీ చేశామని ఈ క్రమంలో దొంగలను పట్టుకుని రికవరీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవార్డు వెనుక మాపై అధికారులు ఉంచిన నమ్మకం కూడా ఉందన్నారు. ఈ అవార్డుతో తమపై మరింత భాద్యత పెరిగిందని రానున్న రోజుల్లో కూడా భాద్యతాయుతంగా పనిచేసి మరిన్ని కేసులను రికవరీ చేస్తామన్నారు.

# జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి

**– సిపిఐ మండల అధ్యక్షుడు సుల్తాన్**

**తుగ్గలి,జనవరి 18,ప్రభాతవార్త :** జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని అలాగే లబ్ధిదారులకు ఇళ్లు నిర్మించుకోవడానికి రూ.5లక్షలు ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి సుల్తాన్ డిమాండ్ చేశారు. సిపిఐ,ఏపి వ్యవసాయ కార్మిక సంఘాల ఆద్వర్యంలో ఇచ్చిన పోరుబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని మారెళ్ల గ్రామంలోని జగనన్న కాలనీలను సందర్శించి లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై వారితో మాట్లాడి వారి సంతకాలను సేకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్,వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో ఇళ్లు నిర్మించుకునే లబ్దిదారులకు రూ.5లక్షలు ఇవ్వాలని అలాగే ఇసుక,ఇనుము,సిమెంటు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లబ్దిదారులంతా తమతో పాటు పోరుబాట కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. పోరుబాట ద్వారా జగనన్న లబ్దిదారులను కలుస్తామన్నారు. జగనన్న కాలనీల్లో ఎక్కడ కూడా మౌలిక వసతులు లేవని,ఇళ్లు నిర్మించుకోవడానికి కూడా కాలనీలు అసౌకర్యంగా ఉన్నాయని అందుకే లబ్దిదారులు ముందుకు రావడం లేదన్నారు. జిల్లాలో చాలా ప్రాంతాల్లో వాగులు,వంకలు,కొండ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు ఇచ్చారన్నారు. మండలంలో పగిడిరాయి,రాతన గ్రామాల్లో మాత్రమే ఇళ్ల నిర్మాణం జరుగుతున్నాయని మిగతా గ్రామాల్లో అసంపూర్తిగా మిగిలిపోయాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యకాస మండల కార్యదర్శి నాగరాజు, బాలగౌడ్,రామాంజిని,వడ్డే నాగేష్,సూరారెడ్డి,చిరంజీవి,మాబుపీరా, వినోద్,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు

**ఆదోని రూరల్,జనవరి 18,ప్రభాతవార్త :** విశ్వ విఖ్యాత,నటసార్వభౌమ,తెదేపా వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు మండల పరిధిలోని నాగలాపురం గ్రామంలో ఘనంగా జరిగాయి. ముందుగా గ్రామంలోని ఎన్‌టిఆర్ అభిమానులు, నాయకులు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు వెంకటేష్,లింగన్న,సుధాకర్,నరసప్ప, మహదేవలు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. పేద,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు ఎన్‌టి రామారావు అని కొనియాడారు. ఎన్‌టిఆర్ వర ్ధంతి సందర్భంగా గ్రామంలోని వృద్ధులు,పిల్లలకు 550అరటిపళ్లు,550బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. రామలింగ,ఉరుకుంద, పెద్ద మల్లేష్, బొజ్జయ్య,భాష,ఈడిగ ప్రసాద్,నరసప్ప, అయ్యప్ప,కొలిమి నరసింహులు,ఎన్‌టిఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# జంబుల పరమేశ్వరీ ఆలయ నిర్మాణానికి రూ.50 వేలు విరాళం

**నంద్యాల, జనవరి 18, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని వైయస్‌ఆర్ నగర్ ప్రాంతంలో గల బుడగజంగాల కాలనీలోని నిర్మాణంలో వున్న జంబులపరమేశ్వరీ ఆలయ అభివృద్ధికి తాటికొండ బుగ్గరాముడు బుధవారం రూ.50 వేలు విరాళాన్ని అందజేశారు. ఈసందర్భంగా తాటికొండ బుగ్గరాముడు మాటా ్లడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. తాను పేదరికం అంటే ఎలా ఉంటుందో చవిచూశానని మా కుటుంబీకులు కూడ పేదరికాన్ని అనుభవించామన్నారు. బుడగజంగాల కాలనీలోని వున్నవారంతా నిరుపేదలేనని తమ కాలనీలోని ఏదైనా సమస్యలుంటే ముందుండి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తానని వార్డు ప్రజలకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఎలాంటి సంకోచం లేకుండా తనను సంప్రదిస్తే పెద్దల దృష్టికి తీసుకెళ్లి పార్టీలకతీతంగా పేద ప్రజలకు అండగా ఉంటానని తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని ఈసందర్బంగా వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డా.నందం బాబురావు, దేరెడ్డి శివారెడ్డి, టైలర్ సుంకన్న, మోతే మౌలాలి, మోతే శివయ్య, బయలుపాటి నారాయణ, తాటికొండ సుంకన్న, మహేష్‌బాబు, తలారి వెంకటసుబ్బయ్య, మోతే బిక్షపతి, పొన్నకంటి శివ తదితరులు పాల్గొన్నారు.

# స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**కౌతాళం, జనవరి18, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన కౌతాళంలో వైఎస్సార్ కాలనీ సర్వేనంబర్ 239/బీ3ఏలో గల 42 సెంట్లు ఓపెన్ సైట్ ఎవరైతే కబ్జా చేశారో వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ మండల నాయకులు రామాంజనేయులు డిమాండ్ చేశారు. పై సర్వే నంబర్‌లోని 42 సెంట్లు స్థలంలో ఎవరైతే గరుసు గానీ బండలు గానీ ఇప్పటివరకు అలాగే ఉనాన్యఓ వాటిని తొలగించి మొత్తం 42 సెంట్లకు ఫినిషింగ్ గానీ, ప్రహారీగోడ గానీ వేయించి ప్రభుత్వ స్థల్నాన కబ్జా గాకుండా కాపాడాలని కోరారు. అలాగే కౌతాళం గ్రామంలో ఇప్పటివరకు చాలా చోట్ల కబ్జాకు గురయ్యాయని ఆరోపించారు. ఈ మేరకు బుధవారం ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌ను కలిసి విన్నవించారు. అక్రమార్కులు ఎంతటివారైనా సరే కఠినంగా చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ భరోసా ఇచ్చారని తెలిపారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**క్రిష్ణగిరి,జనవరి18,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో స్వర్గీయ నందమూరి తారకరామరావు 27వ వర్ధంతి వేడుక లు ఘనంగా జరిగాయి.మండల టి.డి.పి నాయకులు కర్నూలు పార్లమెంటు కార్యవర్గసభ్యులు ఆలంకొండ నబిసాహెబ్,మండల టి.డి.పి అధ్యక్షులు కటారుకొండ మర్రిశ్రీరాములు మండల నాయకులతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఆయన తెలుగువారికి,ఆంధ్రప్రదేశ్‌కు చేసిన చేసిన సేవలను ఈసందర్భంగా స్మ రించుకున్నారు.భావితరాలకు ఆయన చూపిన బాటలు ఎంతగానో ఉపయోగపడ్డాయి.నేడు ఆయన మన మధ్య లేకపోయిన తెలుగువారికి,బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజకీయ చైతన్యం చట్టసభల్లో వారికి స్థానం కల్పించారన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కా ర్యదర్శి మాదపురం గురుస్వామి,రామకృష్ణాపురం దామోదర్‌నాయుడు,లక్ష్మినారయణ,క్రిష్ణగి రి బోయచంద్ర, సుభాన్‌సాహెబ్,తదితరులు పాల్గోన్నారు.

# జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్లకు రూ.5లక్షలకు పెంచాలి-సిపిఐ

**వెల్దుర్తి,జనవరి18,ప్రభాతవార్త :** జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్లకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.1లక్ష 50వేలను రూ.5లక్షల రుపాయలకు పెంచాలని సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ డిమాండ్ చేశారు.స్థానిక సిపిఐ కారా ్యలయంలో ఆయన పోరుబాట గోడపత్రికను బుధవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడ్కో గృహాలను తక్షణమే లబ్దిదారులకు ఇవ్వాలన్నారు.నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ సిపిఐ పోరుబాట చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గిరిబాబు,మాధవక్రిష్ణ,బాలరాజు,నాగమద్దయ్య, డి.రాజు, చిన్నమాదులు,యల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి మాదిగల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించండి

**బనగానపల్లె,జనవరి18,ప్రభాతవార్త:**

బనగానపల్లె నియోజకవర్గం బీజేపీ ఓబీసీ నంద్యాల జిల్లా అధ్యక్షులు శివకృష్ణ యాదవ్ మరియు బీజేపీ మండల అధ్యక్షులు శరత్‌చంద్రలను కలిసి ఎస్సీ వర్గీకరణకు వెంటనే చట్టబద్ధత కల్పించే దిశగా బీజేపీ పెద్దలను ఒప్పించాలని ఎంఎస్‌పీ,ఎమ్మార్పీఎస్,ఎంఎస్‌ఎఫ్ నాయకులు బుధవారం కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నంద్యాల జిల్లా కన్వీనర్ శివన్నారాయణ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కోసం గత 28సంవత్సరాలుగా పోరాడుతుంటే బీజేపీ ప్రభుత్వం మేం అధికారంలోకి వస్తే వంద రోజులలో ఏ,బి,సి,డి వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని మాట ఇచ్చి బీజేపీ ప్రభుత్వం మాట తప్పుతుందని,అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు గడుస్తున్నా తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని ఎస్సీ వర్గీకరణ లేకపోవడంతో వేలాది మంది యువత విద్య,ఉద్యోగవకాశాలు లేక చాలా నష్టపోతున్నారని ఎస్సీ వర్గీకరణకు వెంటనే చట్టబద్ధత కల్పించకపోతే మిగతా రాజకీయ పార్టీలకు పట్టిన గతే బీజేపీకి పడుతుందని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ బనగానపల్లె సీనియర్ నాయకులు పెద్ద మునయ్య మాదిగ,ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులు కత్తి ఓబులేసు మాదిగ,ఎంఎస్‌పీ నియోజకవర్గ నాయకులు నాగేశ్వరరావు మాదిగ,శ్రీను మాదిగ,అవుకు మద్దిలేటి మాదిగ,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మహాజన సోషలిస్ట్ పార్టీ,మాదిగ విద్యార్థి సమాఖ్య నాయకులు మండ్ల ఆంజనేయులు మాదిగ,రామకృష్ణ మాదిగ,లక్ష్మి ప్రహ్లాద మాదిగ,పక్కీర మాదిగ,అవుకు రామచంద్ర మాదిగ,పాతపాడు మహేష్ మాదిగ,బెలుం నాగన్న మాదిగ,నిచ్చెనమెట్ల మద్దిలేటి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# గోనెగండ్ల లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**గోనెగండ్ల జనవరి 18 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎన్టీఆర్ 27వ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా ఆ పార్టీ నాయకులు జరుపుకున్నారు.అందులో భాగంగా మండల కేంద్రమైన గోనెగండ్లలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు.రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు.తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నత మైన వ్యక్తి అని,బీసీల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలను వివరించారు.అలాగే ఆసుపత్రిలో రోగులుకు పాలు బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ నజీర్‌సాహెబ్, తిరుపతయ్యనాయుడు, రమేష్‌నాయుడు, నూరఅహ్మద్, మిన్నల్లా, భారతం రహంతుల్లా,ఫకృద్దీన్,టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొక్కుబడిగా గడపగడపకు మన ప్రభుత్వం

**: హాజరు కాని నాయకులు..అధికారులతోనే మమ**



**ప్యాపిలి జనవరి18(ప్రభాతవార్త):** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి వివరించి అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలను అందించాలనే ఉద్దేశ్యంతో పాలకులు అమలు చేస్తున ్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మొక్కుబడిగా మారింది. గ్రామాలలో నిర్వహించే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వైకాపా నాయకులు హాజరు కావడం లేదు. అధికారులే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని తూతు మం త్రంగా నిర్వహించి మమ అనిపిస్తున్నారు. మండల పరిధిలోని వెంగళాంపల్లె గ్రామంలో బుధవారం నిర్వహించిన గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమానికి వైకాపా నాయకులు హాజరు కాలేదు. సర్పంచ్ సర్పంచ్ కొండాపురం రంగస్వామి ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్పీ డివో ఫజిల్‌రహిమాన్, తాహసిల్దార్ చంద్రశేఖర్‌వర్మ, ఈవోఆర్డీ బాలక్రిష్ణ, ఏవో షేక్షా వలి, ఏఈఈ ప్రభాకర్‌రెడ్డి , ఏపిఎం క్రిష్ణమూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ రవి, సినియర్ అసి స్టెంట్ సుధాకర్‌రెడ్డిలు హజరై గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మమ అనిపించారు.తూతు మంత్రంగా నిర్వహించే కార్యక్రమాల వల్ల ప్రజలకు ఒరిగేందే మిటని గ్రామస్తులు బహిరంగంగానే చమత్కరిస్తున్నారు. ఏది ఏమైనప్పటికి గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం మాత్రం నామమాత్రంగా మారిందని చెప్పవచ్చు.

# వేలం పాటల ద్వారా పెరిగిన ఆదాయం

**గడివేముల, జనవరి18, ప్రభాతవార్త ;** మండలంలోని శ్రీ దుర్గా సమేత భోగేశ్వరస్వామి దేవస్థానంలో 2023వ సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా తాత్కాలిక అంగళ్లు నిర్వహించుకునేందుకు బుధవారంనాడు వేలం పాటలు నిర్వహించారు. పర్యవేక్షణ అధికారి రవికిరణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈవో చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వేలం పాటలో గత వేలం పాట ఆదాయంకన్నా రూ.66,200 ఆదాయం అధికంగా వచ్చినట్లు ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. గతంలో రూ.1,40,800 ఆదాయం రాగా, ప్రస్తుతం రూ.2,07,000 ఆదాయం వచ్చిందన్నారు. అనంతరం శివస్వాముల సౌకర్యార్థం అన్నదానం కార్యక్రమాన్ని పర్యవేక్షణ అధిాఆరి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఈఓ చంద్రశేఖర్‌రెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఫిబ్రవరి 16 వరకు ఈ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అర్చకులు శ్యామ్‌సుందర్‌శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గిరిధర్, ఆలయ సిబ్బంది రమణ తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు

**గూడూరు,జనవరి 18, ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గూడూరు నగర పంచాయతీలో స్పూర్తి యూత్ ఆధ్వర్యంలో ఆటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను మంగళవారం సాయంత్రంతో ముగిసాయి. ఈ పోటీల విజేతలకు బుధవారం అస్లాం కాంప్లెక్సులో బహుమతులను గూడూరు నగరపంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు, వైఎస్ చైర్మన అస్లాంలు అందజేశారు. వాలీబాల్ పోటీలలో బహుమతిని సాధించిన గూడూరు కోటా వీధి జట్టుకు రూ.1016లు అందించారు. రెండవ బహుమతి ఎబిఎం జట్టుకు రూ.5016లు, కెడిసిసి డైరెక్టర్ పత్తిరంగడు, అలాగే బైక్ బ్యాలెన్సు పోటీలలో మొదటి బహుతిని సాధించిన తాండ్రపాడు భరత్‌కు రూ.3016లు రెండవ వైస్ చైర్మన్ లక్ష్మన్న,రెండవ బహుమతిని బోయ గంబగిరి గెలుపొందగా రూ.1516లు వైకాపా నాయకులు దుబ్బరాజు అందించారు. అదే విధంగా పరుగు పందెంలో చనుగొండ్లకు చెందిన చంద్రన్న మొదటి స్థానం సాధించాడు. అతనికి మొదటి బహుమతిగా రూ.3016లు కోఆప్షన్ మెంబర్ మదార్ అందించారు. రెండవ బహుమతిని చనుగొండ్ల గ్రామానికి చెందిన సురేంద్ర గెలుపొందాడు. అతనికి కౌన్సిల్ ఖలీల్ రూ.1516లు అలాగే తిండి వీరుల పోటీలలో కానాపురం గ్రామానికి చెందిన నరసింహులు మొదటి స్థానం సాధించాడు. ఆ విజేతకు కౌన్సిలర్ మద్దిలేటి రూ.2016లు,రెండవ బహుమతిని గూడూరుకు చెందిన అజయ్‌కు వైకాపా నాయకులు దండు శ్రీను రూ1016లను అందించారు. ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు వైకాపా నాయకులు క్రాంతి గౌడ్ భోజన వసతిని కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దస్తగిరి,నందకిశోర్,టీచర్‌కిశోర్,మునగాల సర్పంచు రామాంజినేయులు,కెడిసిసి డైరెక్టర్ సత్యాలు,వైకాపా నాయకులు ములగేరి రంగడు,పాములశివ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**గూడూరు,జనవరి 18, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలోని వీరభద్రస్వామి కళ్యాణ మండపంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి వేడుకలను టీడీపీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా వారు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మండల కన్వీనర్ సుధాకరరెడ్డి,పట్టణ టీడీపీ కన్వీనర్ గజేంద్రగోపాల్,టీడీపీ నాయకులు విజయరాఘవరెడ్డి, సుందరరాజు, సలీం,మద్దలేటి, గోపాల్,శ్రీనివాసులు, నాగప్పయాదవ్, నాగేష్,వెంకటరాముడు,

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా నిర్వహిస్తాం



పాలకమండలి సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్

**మహానంది, జనవరి 18, ప్రభాతవార్త:** వచ్చే నెలలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి, ఆలయ ఇఒ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం 12వ పాలకమండలి సమావేశంలో పలు అభివృద్ధి, బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై పాలకమండలి సభ్యులతో చర్చించి నిర్ణయాలు తీసుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. అనంతరం ఆలయ చైర్మన్ మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు లడ్డు ప్రసాదాల తయారీ సుమారు 1.40 లక్షల లడ్డులు తయారుచేసేందుకు అమోదం తెలపడం జరిగిందన్నారు. ఈనెల 24వ తేది కో-ఆర్డినేషన్ సమావేశం నంద్యాలలో జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా నందిసర్కిల్ వద్ద సిసిరోడ్డు ఏర్పాటు, టిటిడి కళ్యాణమండపానికి పెయింటింట్, ప్రతి శివరాత్రి కంటే ఈసారి భిన్నంగా ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా క్షేత్రంలో కేరళవాయిద్యం, చెక్కభజన, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఒకసంవత్సర కాలపరిమితి గాను వివిధ రకాల టెండర్లను నిర్వహించేందుకు త్వరలో వేలాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఉభయ టోల్‌గేట్లు, పాదరక్షలు, మరుగుదొడ్లు, షాపింగ్ కాంప్లెక్స్ నందు మిగిలిన షాపులకు టెండర్ల నిర్వహణ చేయనున్నట్లు తెలిపారు. క్షేత్రంలో భక్తుల కోసం ఉచిత విభూది పంపిణి కార్యక్రమం చేయనున్నట్లు తెలిపారు. ఉదయాస్తమాన సేవలు, ప్రదోశకాల సేవలు త్వరలో ప్రారంభించేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా లక్షరూపాయలు చెల్లిస్తే 15 సంవత్సరాల పాటు ఈసేవా కార్యక్రమాలన్ని భక్తులకు ఉచితంగా చేసుకునే విధంగా కల్పిస్తామన్నారు. స్వామివారి ప్రసాదం పంపిణి కింద ఆలయంలోని గోశాల యందు వున్న ఆవులను, కోడెదూడలను చెంచులకు ఉచితంగా పంపిణి చేసే కార్యక్రమం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రసాదాల తయారీకి సంబంధించిన సరుకుల పంపిణి రాజేష్ కాంట్రాక్టరు గుంటూరు వారు టెండర్ కోట్‌చేయడం జరిగిందని ఆ తరువాత తిరిగి ఆలయ అధికారులు రేట్లకు నేగోసియేషన్ కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో పాలక మండలి సభ్యులు గంగిశెట్టి మల్లిఖార్జున, ఆలయ ఎఇఒ మధు, సూపరింటెండెంట్ ఓ వెంకటేశ్వర్లు, ఆలయ అధికారులు, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయసాధనకు టిడిపి కార్యకర్తలు సైనికుల్లా కృషిచేయాలి



**నంద్యాల విద్య, జనవరి 18, ప్రభాతవార్త:** సినీ, రాజకీయ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక చరిత్ర సృష్టించిన మహనటుడు యుగపురుషుడైన మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా పట్టణంలో కోలాహలంగా ర్యాలీలు నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్సీ ఎన్ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, టిడిపి బిసిసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ల అధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర టిడిపి కార్యదర్శి జిల్లెల శ్రీరాములు, కౌన్సిలర్లు మాబువలి, పిచ్చుక నాగార్జున, పట్టణ టిడిపి అధ్యక్షులు మనియార్ కలీల్, విజయభాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, తిమ్మయ్య, చెన్నమ్మ, మాజీ కౌన్సిలర్ చింతల సుబ్బరాయుడుల అధ్వర్యంలో శ్రీనివాస సెంటర్‌లో వున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఆప్రాంతమంతా జై ఎన్టీఆర్, జై టిడిపి అనే నినాదాలతో మారుమోగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుజాతి కీర్తిని ప్రపంచ చిత్రపటంలో నిలిపిన గొప్ప మహనీయ వ్యక్తి అని టిడిపిపార్టీ అంటే పేదల బడుగు, బలహీనవర్గాల బిసిల పార్టీ అంటూ ప్రకటించి రాష్ట్రమంతా ఉప్పెనలా తిరిగి ప్రజల గుండెల్లో నిలిచిన మహనీయుడని కొనియాడారు. సమాజమే దేవాలయం, కార్యకర్తలే ప్రాణమంటూ టిడిపిపార్టీని స్థాపించి రాష్ట్రంలోని ఆంధ్రుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయి ఎన్నోసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలుచేసి దేశచరిత్రలో ఒకమహనీయుడుగా రూపొందారని ఆయన కీర్తిని కొనియాడారు, రాబోయే రోజుల్లో టిడిపి పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. వైసీపీప్రభుత్వం పేదల జీవితాల్లో చీకటి నింపిందని పేర్కొన్నారు. కార్యకర్తలంతా కలిసి కట్టుగా ఐక్యమత్యంతో కృషిచేసి రాబోయే అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సాధించి ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడును చూడాలని వారు అకాంక్షించారు. కార్యక్రమంలో టిడిపి పార్టీ పోల్ కో-ఆర్డినేటర్ కుందూరు శివరామిరెడ్డి, ఉశేన్‌సా, వార్డు టిడిపి ఇన్‌చార్జి సభ్యులు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మరులేని మహానాయకుడు ఎన్టీఆర్

**వెలుగోడు, జనవరి18, ప్రభాతవార్త :** మరులేని మహానాయకుడు రాష్ట్ర మాజిముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని తెదెపా నాయకులు ఖలీల్‌అమీర్‌హంజా, జాకీర్‌వుశేన్, మోమిన్ రసూల్ అన్నారు. బుధవారం ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల సందర్భంగా వెలుగోడు పట్టణంలోని నీలంసంజీవరెడ్డి కాలేజ్ ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహనికి తెదెపా నాయకులు పూలమాలలు వేసి ఘననివాళ్లు అర్పించారు. వారు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలకు త్రాగు, సాగునీరు అందించాలన్న ఉద్దేశ్యంతో వెలుగోడు జలాశం ఏర్పాటు చేసి 17టియంసీల నీరు నిల్వ ఉండేలా చర్యలు చేపట్టారని కొనియాడారు. కార్యక్రమంలో తెదెపా నాయకులు కలాం సయ్యద్, మోత్కురు రామానాయుడు, అయూబ్‌ఖాన్ పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమంపై ఎంఎల్ఏ ఆరా!..



సంక్షేమ పథకాలపై ఆరా తీస్తున్న ఎంఎల్ఏ.

**కోసిగి, జనవరి 18, ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమంపై ఆరా తీస్తూ, గ్రామ సమస్యలు గుర్తించడమే ప్రధాన అంశాలుగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతోందని మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి పేర్కొన్నారు.. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుదవారం కోసిగిలోని మూడో సచివాలయం పరిధిలో మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి, మేజరు గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ, ఎంపీపీ లవకుశ ఈరన్నలతో కలసి ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి ప్రతి గడపను సందర్శించారు.. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ కేవలం అర్హతే ప్రామాణికంగా కుల, మత వర్గ, వర్ణ ప్రాంత, పార్టీ బేధాలు లేకుండా సమదృష్టితో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అందిస్తున్నాడని అన్నారు.. ముఖ్యంగా గ్రామ సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత చేరువైన పరిపాలన అందించడం జరుగుతుందన్నారు.. పథకాలు అందుకున్న ప్రతి కుటుంబం జగనన్న పట్ల పూర్తి కృతజ్ఞతా భావంతో ఉన్నారని తెలిపారు.. ముందుగా వార్డులోని మహిళలు ఎంఎల్ఎకు ఘన స్వాగతం పలికారు..ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి ఆరా తీసారు.. ఇంకా ఎవరికైనా సంక్షేమ పథకాలు అందనిచో వెంటనే సంబందిత అధికారులను కలువాలని, వెంటనే పనులు చేయాలని అధికారులకు సూచించారు..అంతేకాక సంక్షేమ పథకాలను పొందే విషయంలో మధ్య దళారులకు ఎలాంటి పైసలు ఇవ్వరారని, ఒకవేళ ఎవరైన ఇలా ప్రవర్థిస్తే వెంటనే తనకు తెలిపాలన్నారు.. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రుద్రగౌడ్, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, సాగునీటి సంఘం మాజీ చైర్మన్ ఐరన్‌గల్ శ్రీనివాసరెడ్డి, బెట్టన్నగౌడ్, సింగల్‌విండో అధ్యక్షులు మఠం మహంతేష్‌స్వామి, సీనియర్ నాయకులు నాడిగేని నరసింహులు.. మాణిక్యరాజు, మాజీ ఎంపీపీ భీమక్క, మాజీ జెడ్‌పిటిసి దళవాయి మంగమ్మ, యువనాయకులు జగదీష్‌స్వామి, నాడిగేని నాగరాజు, ఇంజనీర్లు మల్లికార్జునరెడ్డి, షేక్షావలి, వీరేష్, ఎపివో జయరామ్, ఎపియం సత్యమ్మ, మెడికల్ అధికారి డాక్టర్ మనోజ్‌కుమార్, వక్రాణి వెంకటేశ్వర్లు, హోళగుంద కోసిగయ్య, దొడ్డి నరసన్న, వారం ఈరన్న, కెయి.నరసింహులు, కాల్వ లక్ష్మయ్య, సంజిపోగు రాజేష్, కాంట్రాక్టర్ బసిరెడ్డి, నాగరాజు,

## ముస్లింల సంక్షేమానికి అండగా ప్రభుత్వం : ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి



ఎంఎల్ఎను సన్మానిస్తున్న ముస్లింలు.

**కోసిగి, జనవరి 18, ప్రభాతవార్త :** ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉండి చేయూతను అందిస్తున్నట్లు మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి అన్నారు.. బుధవారం కోసిగిలోని ముస్లింల కాలనీలో ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డితో కలసి ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి పర్యటించారు..ఈ సందర్భంగా ముస్లీం కాలనీలో పర్యటించగా ముస్లీం పెద్దలు ఎంఎల్ఎను సాదరంగా స్వాగతం పలికి ఆయనను సన్మానించారు.. అలాగే ముస్లీం పెద్దలు ఎంఎల్ఎ తలపై తాజ(టోపీ)ను పెట్టి సన్మానించారు.. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు ముస్లీంలను ఓటు బ్యాంకులుగా ఉపయోగించుకుని వారి సంక్షేమాన్ని విస్మరించారన్నారు.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి ముస్లీంలకు అనేక పథకాలను అమలు చేసి వారి సంక్షేమానికి పెద్దపీట వేసారన్నారు.. ముస్లీంలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత మనకే దక్కుతుందన్నారు..నేడు ఆయన బాటలోనే తన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నడుస్తూ ముస్లీంల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని తెలిపారు.. ఇలా ముస్లీం సోదరులకు అన్ని రకాలుగా మన జగనన్న ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లవకుశ ఈరన్న, మేజరు గ్రామసర్పంచ్ సంజి పోగు అయ్యమ్మ, బెట్టన్నగౌడ్, నాడిగేని నరసింహులు, మఠం మహంతేష్, మాణిక్యరాజు, మంగమ్మ, భీమక్క, నాడిగేని నాగరాజు, జగదీష్‌స్వామి, తదితరులు పాల్గొన్నారు..

## పారదర్శక పాలనే వైసీపీ ధ్యేయం : ఎమ్మెల్యే శిల్పా

**నంద్యాల, జనవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసీపీప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల్లో అనేక సంక్షేమ పథకాలు అందుబాటులోకి వచ్చాయని ప్రజలే దేవుళ్లుగా భావిస్తు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శక పాలన అందిస్తున్నారని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. బుదవారం నంద్యాలమండలంలోని గుంతనాల, ఎ శివరామాపురం, బి శివరామాపురం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామప్రజలు ఘనస్వాగతం పలికారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ కరపత్రాలను లబ్దిదారులకు అందించి సమస్యలున్నాయా అంటూ అడిగి తెలుసుకొని అధికారులకు అక్కడిక్కక్కడే పరిష్కరించాలని అదేశాలు ఇచ్చారు. అర్హులైన లబ్దిదారులకు పథకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. టిడిపి నాయకులు వైసీపీ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలన్ని 90 శాతం పూర్తిచేసి చరిత్రలో నిలిచిపోయారన్నారు. రాష్ట్రంలో సచివాలయాలు ఏర్పాటుచేసి ప్రజలందరికి పారదర్శక పాలన అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి శెట్టి ప్రభాకర్, గ్రామసర్పంచ్ గాలి సరోజ, గాలి సురేంద్రారెడ్డి, రాజారెడ్డి, పుల్లారెడ్డి, వేణుగోపాల్, పోలూరు మహేశ్వర్‌రెడ్డితో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



సిసి రోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా

## సమస్యాత్మక, ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై గట్టి నిఘా ఉంచాలి : జిల్లా ఎస్పీ

పోలీసు స్టేషన్‌లను ఆశ్రయించే బాధితుల ఫిర్యాదుల పై సత్వరమే స్పందించాలి....




**కర్నూలు క్రైమ్, జనవరి, 18, ప్రభాతవార్త :-** కర్నూలు నగరంలోని బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని డిఎస్పీలు సిఐలు ఎస్సైలతో జిల్లా ఎస్పీ నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఫ్యాక్షన్ గ్రామాల గురించి రివ్యూ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామాలను సందర్శించాలన్నారు. పల్లె నిద్ర కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ప్రస్తుత పరిస్థితులలో తీసుకోవలసిన జాగ్రత్తలపై పాత కేసుల గురించి ఆరా తీశారు. ఫీల్డ్ వర్క్ పై దృష్టి సారించాలన్నారు. పిటి ట్రయల్ కేసుల లో శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డిఎస్పీలు సిఐలు ఎస్సైలు ముఖ్యమైన ట్రైయల్ కేసుల్లో బాధ్యతగా ఉండలి. గ్రామ సభలు ఏర్పాటు చేయాలన్నారు గ్రామాల ప్రజలతో సత్సంబధాలు పెంపోందించుకోవాలన్నారు. ఆయా గ్రామాల ప్రజల నుండి సమస్యల గురించి సమాచారాన్ని సేకరించాలన్నారు అక్రమంగా రేషన్ బియ్యం తరలించకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. రౌడి షీటర్‌కు కౌన్సిలింగ్ చేయాలన్నారు కిరాయి హంతకలు దొంగల ముఠాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. అక్రమ మైనింగ్ క్వారీస్ ఎక్స్‌ప్లోజివ్స్ ట్రాన్స్‌పోర్టు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు అసాంఘిక కార్యకలపాలు ఒపెన్ డ్రింకింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు స్టేషన్‌ల పరిధిలలోని శివారు ప్రాంతాలలో పోలీసులు ఫీల్డు లో విధులు నిర్వహించాలన్నారు. కర్ణాటక తెలంగాణ రాష్ట్రా నుండి జిల్లా సరిహద్దుల బార్డర్‌లో అక్రమ మద్యం రవాణ జరగకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు. పోలీసుస్టేషన్లకు వచ్చే బాధితులు ఫిర్యాదుల పై సత్వరమే స్పందించాలన్నారు. కర్నూలు పత్తికొండ ఆదోని ఆదోని సబ్ డివిజన్‌లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న యుఐ కేసులు గ్రేవ్ కేసులు ఆస్తి నేరాల రికవరీ పిఎసిఎస్ఓ కేసులు ఎస్సీ ఎస్టీ కేసుల పై జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ సమీక్షించారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి ప్రసాద్ లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు డిఎస్పీలు వెంకటాద్రి వెంకట్రామయ్య యుగంధర్ బాబు శ్రీనివాసులు వినోద్ కుమార్ నాగభూషణం మహేష్ మరియు సిఐలు ఎస్సైలు తదితరులు పాల్గోన్నారు.

## అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలు అమలు - రెండవరోజు గడపగడపకు వెళ్లిన ఎమ్మెల్యే



లబ్ధిదారులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**పాములపాడు రూరల్, జనవరి 18, ప్రభాతవార్త :** అర్హులైన పేదలందరికి సంక్షేమపథకాలు అందించిన ఘనత తమప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే తొగూరు ఆర్థర్ అన్నారు. బుధవారం మద్దూరు గ్రామంలో గదపగదపకు మనప్రభుత్వం కార్యక్రమం ఎండవరోజు కొనసాగింది. ఇంటింటికి వెళ్లి లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకొన్న ఎమ్మె ల్యే ప్రభుత్వం అందచేసిన కరపత్రాలను ప్రజలకు ఎమ్మెల్యే అందచేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి ఎన్నోఒడిదుడుకు ఎదుర్కొంటున్న మహిళల సంక్షేమం కోసం వైయస్‌ఆసరా, చేయూత వంటి పథకాలు, విద్యార్థులకు జగనన్న వసతి దివేన, విద్యాదీవెన, అమ్మఒడి పథకాలు, రైతులకురైతుభరోసా, పంటల భీమా వంటి పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామవాలంటరీలు అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమపథకాలు అందించాలని మ్మెల్యే సూచించారు. రహదారులు నిర్మించాలని, నీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు గ్రామప్రజలు విన్నవించారు. కార్యక్రమంలో తహసిల్ధార్ రత్నరాధిక, ఎంపిడివో సుమిత్రమ్మ, ఎస్ఐ అశోక్, ఏవో ఫణీశ్వరెడ్డి, ఏపియం అనురాధ, ఎంఇవో బాలాజినాయక్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెరకార్పోరేషన్ డైరక్టర్ ఒర్సురామసుబ్బయ్య, వైకాపా నాయకులు ముడియాల రమణారెడ్డి, చౌడయ్య, రామలింగేశ్వరెడ్డి, ముడియాల సుబ్బారెడ్డి, రాజన్న, స్వామిదాసు, జబ్బార్, పీరయ్య, ఎంపిటిసి బషీర్ అహ్మద్, సర్పంచ్ అక్తరున్నిసా, భీమశేఖర్, శివలింగం, చాంద్‌బాష, రేకందర్ సాయికృష్ణ, సుబ్బన్న, పరుశురాముడు, జంబులయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలు



**కోవెలకుంట్ల, జనవరి 18, ప్రభాతవార్త :** ఉమ్మడి అంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరితారకరామారావు వర్ధంతి వేడుకలు కోవెలకుంట్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భముగా మాజీ మార్కెట్ యాడు చైర్మన గడ్డంనాగేశ్వరరెడ్డి సీనియర్ తెలుగు దేశం నాయకులు గడ్డంరామకృష్ణారెడ్డి, గడ్డంఅమరనాదరెడ్డిలు యన్‌టిఅర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలుఅర్పించారు. అనంతరము బనగానపల్లెలో జనార్దనరెడ్డి నేతృత్వంలో నిర్వహించిన రక్తదాన శిబిరము వద్దకు అక్కడ గడ్డంనాగేశ్వరరెడ్డి, గడ్డం అమరనాదరెడ్డి, కత్తిసురేష్‌లు రక్తదానము చేశారు అనయతో పాటు చిన్న కొప్పెర్ల యంపిటిసి కత్తి సురేష్ కూడా రక్తదానము చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిటిసి లింగాలనాయుడు, వల్లంపాడు ఉపసర్పంచు నియోజక వర్గం వాణిజ్య విభాగ ప్రదాన కార్యదర్శి అయిన గార్లపాటి. జగదీశ్వరరెడ్డి బుచ్చన్న మండల ఉపాద్యాక్షులు గడ్డంనాగార్జునరెడ్డి అబిరుచి మద్దిలేటి, ధుంజయయాదవ్ యస్ టిలనాయకుడు రాజశేఖరు, కట్టుబడికులాయి ఎవిసుబ్బారెడ్డి, పాల్గొన్నారు.

## మహనీయుడు ఎన్టీఆర్



**కౌతాళం, జనవరి18, ప్రభాతవార్త ;** నందమూరి తారక రామారావు సేవలు ఎనలేనివని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య పేర్కొన్నారు. బుధవారం నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ పార్టీని స్థాపించి తొమ్మిది నెలల వ్యవధిలోనే అధికారంలోకి తీసుకొచ్చారని, పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఎన్టీఆర్ హయాంలోనే తెలుగువారికి ప్రత్యేక గుర్తింపు లభించిందని, తెలుగు రాష్ట్రాలకు ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. సీనియర్ టీడీపీ నాయకులు బిడుదూరి సీతారామిరెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిన మహనేత ఎన్టీఆర్ అని, ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. తెలుగు తెరకు మకుటంలేని మహారాజు ఎన్టీఆర్ అని, పేదవారికి కూడు, గుడ్డ అందాలనే ఉద్దేశ్యంతో ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొని పేద ప్రజల్లో మహనీయుడిగా నిలిచిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని చెప్పారు. ఎన్టీఆర్ మన మధ్య లేకపోయినా ఆయన వేసిన బాటలో టీడీపీ పార్టీ కార్యకర్తలు, నాయకులు క్రమశిక్షణతో ముందుకెళ్లాని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్లఉ నరసింహమూర్తి, నీలకంఠరెడ్డి, ముక్కన్న, చిన్న, సిద్ధప్ప, హోళ్వి, రామలింగన్న, సత్యరాజు, ఈరన్న, నాగిరెడ్డి, చిన్న, పెద్ద సిద్ధయ్య, సత్యరాజ్, లక్కేగోవిందు, రంగస్వామి, పక్కిరయ్య, శ్రీరాములు, కురువ నాగేష్, హనుమంతు, యంకోబా, చంద్ర, మారెప్ప, ఈరన్న, వెంకటేష్, గోవిందు, ఎలిషా, వీరేష , నాగరాజు, ఉసేని, బుడదొడ్డి, నజీర్, మారెప్ప, నవీన్, నరసింహా, వీరేష్, రహమాన్, అంజి, శ్రీరామ్, రామాంజనేయులు, శ్రీను, జాకీర్, వలి, కృష్ణ, బద్రి, కార్యకర్తలు బాలయ్య, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీసులకు ప్రశంసాపత్రాలు....



వీక్లిబెస్ట్ పరాఫ్రర్మెన్స్ ప్రశంసాపత్రాలను అందుకున్న పోలీసులు

**కర్నూలు క్రైమ్, జనవరి, 18, ప్రభాతవార్త :-** విధి నిర్వహణలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన పోలీసులకు హోంగార్డులకు డిసెంబర్ నెలకు సంబందించి పోలీసులను మరియు హోంగార్డులను మొత్తం 9 మందిని వీక్లి బెస్ట్ పర్ఫార్మెన్స్‌కు ఎంపిక చేసి జిల్లా పోలీసుల కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు. విధుల పట్ల అంకితభావంతో పని చేసి పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించారు. విధి నిర్వహణలో ప్రతిభను గుర్తించి ప్రోత్సాహకంగా అవార్డులను అందజేస్తే వారిలో మరింత ఉత్సాహం పెరిగి ఇంకా నిబద్ధతతో విధులు నిర్వహిస్తారని వారిని మరింత చైతన్యవంతుల్ని చేసే ఉద్దేశంతో వీక్లిబెస్ట్ పరాఫ్రర్మెన్స్ ప్రశంసాపత్రాలను పోలీసు సిబ్బందికి అందజేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలియజేశారు. పోలీసు సిబ్బందిలో ఉన్న ప్రతిభను గుర్తించి ఇలాంటి అవార్డులను అందజేయడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వీక్లిబెస్ట్ పరాఫ్రర్మెన్స్ ప్రశంసాపత్రాలను అందుకున్న పోలీసులు జిల్లా ఎస్పీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కెఇ శ్యాంబాబు



**పత్తికొండ, జనవరి18, ప్రభాతవార్త:** పత్తికొండ గుత్తి రోడ్డు మార్కెట్‌యార్డు దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా పత్తికొండ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ కెఇ శ్యాంబాబు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కెఇ శ్యాంబాబు మాట్లాడుతూ కిలో రూ.2లకు బియ్యం అందించి పేదల కడుపు నింపిన మహనీయుడని అలాగే ఉచితంగా ఇళ్ల నిర్మాణాలను చేపట్టి పేదల కష్టాలను తీర్చిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని ఆయన కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయాల్లో ప్రాతినిధ్యం కల్పించిన వ్యక్తి అని, మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. పేదల కోసం నిరంతరం కష్టపడే వ్యక్తి, రాజకీయ వేదికల ద్వారా పేదలను చైతన్యం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుడిసె నరసింహయాదవ్, తిరుపాల్, విజయమోహన్ రెడ్డి, ఎద్దులదొడ్డి శ్రీనివాసులు, సంజప్ప, సింగం శ్రీను, మాజీ కోఆప్షన్ మెంబర్ మీరా ఉసేన్, వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉదయం పనికి రాగనే పోటోతో హాజరు పంపించాలి-పిడి



ఉపాది పనులను పరిశీలిస్తున్న పిడి

**కోవెలకుంట్ల, జనవరి 18, ప్రభాతవార్త :** ఉపాది పనులకు ఉదయం కూలీలు రాగనే ఫీల్డుఅసిస్టెంట్, మెటీలు కూలీ పోటోను తీసి హాజరుతో పంపాలని పిడి రామచంద్రారెడ్డి అదేశాలు జారీ చేశారు. బుధవారము ఉపాది పిడి రామచంద్రారెడ్డి కోవెలకుంట్ల మండలంలోని జోలదోరావి, గుల్లదుర్తి గ్రామాల్లో జరుగు తున్న జరిగిన ఉపాది పనులను అకస్మికంగా తనికీ చేశారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఉపాది పనులకు వచ్చే విదముగా చైతన్య పరచాలని చెప్పారు. అలాగే ప్రతి కూలీకు రోజువారీగా రూ 257 కూలీ పడేవిదముగా కూడాలని చెప్పారు. అనంతరము అక్కడే ఉన్న కూలీల మస్టరు, అలాగే పనులు తనికీ చేశారు. అనంతరము గుల్లదుర్తి గ్రామానికి చేరుకుని అక్కడ కూడా కూలీల అహజరు పట్టీనీ పరివీలించారు. అక్కడ అయన మాట్లాడుతూ కూలీలు ఉదయము పనికి రాగనే మొదట ఉదయం 7గంటలకే ముఖముతో కూడిన హజారు పంపాలని చెప్పారు. తిరిగి నాల్గు గంటల తర్వాత కూడా వారి పోటోతో కూడిన హాజరు ఫీల్డుఅసిస్టెంట్ పంపాలని చెప్పారు. ఈయన వెంట ఎపిడి సాంబశివరావు, యంపిడిఓ మహమ్మద్‌దౌలా, ఎపిఓ శ్రీవిద్య, యఫ్ఎలు జయబారత్‌రెడ్డి టిఎలు పాల్గొన్నారు.

## వార్త నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**కల్లూరు, జనవరి18, ప్రభాతవార్త:** కల్లూరు మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పి.వి.రమేష్‌బాబు చేతుల మీదుగా వార్త నూతన సంవత్సర క్యాలెండర్‌ను కల్లూరు మండల రిపోర్టర్ నాగేంద్ర ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం తహసీల్దార్ రమేష్‌బాబు మాట్లాడుతూ పత్రికారంగంలో ఎప్పటికప్పుడు సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తూ అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు వారధిగా ఉంటూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్థంగా పనిచేస్తున్న విలేకరులను నిజంగా అభినందించాలని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కల్లూరు రిపోర్టర్ నాగేంద్ర, ఆర్ఐ వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జెడ్పీటీసీ అల ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా వార్త నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**కల్లూరు, జనవరి18, ప్రభాతవార్త:** మండలంలోని పెద్దటేకూరులో జెడ్పీటీసీ కార్యాలయం నందు జెడ్పీటీసీ సభ్యుడు అల ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా వార్త నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 27వవార్డు కార్పొరేటర్ దండు లక్ష్మికాంతరెడ్డి మరియు భాస్కర్‌రెడ్డి మరియు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ అల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పత్రికా రంగంలో ఎప్పటికప్పుడు సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తూ అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు వారధిగా ఉంటూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్థంగా పనిచేస్తున్న వార్త దినపత్రికనను నిజంగా అభినందించాలని అల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.



వార్త నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు అల ప్రభాకర్‌రెడ్డి, రిపోర్టర్ నాగేంద్ర